# మనం ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 17 | నవంబర్ | 2023 | పేజీలు : 12


## నేడు రాహుల్‌గాంధీ రాక
### మణుగూరులో రోడ్ షో



**ఖమ్మం, నవంబర్ 16(మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ నేడు మణుగూరుకు రానున్నారు. శుక్రవారం ఉదయం గన్నవరం విమనాశ్రయం నుండి మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఉదయం 12 గంటలకు చేరుకుంటారు. అక్కడి అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించనున్నారు. తొలిసారిగా రాహుల్‌గాంధీ రానుండడంతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. సభాస్థలిని ఎస్పి వినీత్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొననున్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలతో
# మైనార్టీలకు మేలు

-హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
-ఖమ్మంలో పువ్వాడ గెలిపించాలని విన్నపం
- ఖమ్మంలో రోడ్ షో



**ఖమ్మం, నవంబర్ 16(మనం బ్యూరో):** కేసీఆర్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు అనేక ప్రయోజనాలు చేకూరాయని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఎంతో మేలు కలిగిందని అన్నారు. తెలంగాణ వచ్చాక మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10,600 కోట్లు వెచ్చించిందని వివరించారు. మైనార్టీలను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మైనార్టీ ప్రజలు కూడా అండగా ఉండాలని కోరారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తి ఆర్ఎస్ఎస్ భావజాలమున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ సీఎం అభ్యర్థి కేసీఆరేనని స్పష్టం చేశారు. కానీ ఇప్పటికీ ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని విమర్శించారు. కాంగ్రెస్లో 20 మంది సీఎం అభ్యర్థులున్నారంటూ ఆ పార్టీ నేతలే చెప్పుకుంటుండడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అనే భావనతోనే తాను కరీంనగర్లో మాట్లాడాను తప్ప ముస్లిం మైనార్టీలను తప్పుపట్టలేదని అన్నారు. తన వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని అన్నారు. ఖమ్మం గతంలో ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఇక్కడి ప్రజలు ఆలోచించాలని కోరారు. అజయ్కుమార్ చాలా మంచి వారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పువ్వాడ అజయ్ కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.



## ఖమ్మంలో బీఆర్ఎస్‌కి భారీ షాక్
### కాంగ్రెస్‌లో చేరిన 18వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు

**ఖమ్మం, నవంబర్ 16(మనం న్యూస్):** 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి, మందడపు మనోహర్ బీఆర్ఎస్ పార్టీని వీడి మాజీ మంత్రివర్యులు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్ మాట్లాడుతూ తోటి కార్పొరేటర్ తిట్టరాని తిట్లు తిట్టడం వల్లనే మనోవేదనకు గురై మనసుకు నచ్చింది చేశానన్నారు. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేశాను కాబట్టి ప్రజలు నన్ను మరోసారి ఆదరించారన్నారు. నా చేత సంతకం చేయించుకున్న ఎంప్టీ నోటును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుమ్మల గారి పిలుపుమేరకు ఆనాడు టిఆర్ఎస్ లోకి, నేడు కాంగ్రెస్ లోకి చేరినట్లు తెలిపారు. మనోహర్ మంచివాడు అని తుమ్మల అన్న నాటినుండి, నాపై అనుమానపు వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. అందుకే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నామన్నారు. తోటి కార్పొరేటర్లు ఇకనైనా కళ్ళు తెరిచి అధికార అహంకారంతో అక్రమాలకు పాల్పడుతున్న ఉన్న వారిపై వైపు కాకుండా అభివృద్ధి ప్రధాతైన తుమ్మల అనేది నిర్ణయించుకోండని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు జావిద్, సాదు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, ముస్తఫా గారు, ఆశ్రిఫ్, పాషా, శేషగిరి, దొడ్డ నగేష్, ఆనంద్ , జగన్‌తో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెట్టించిన..అక్రమ కేసులను ఎత్తివేపిస్తా

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం
- సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కైకొండాయిగూడెం కార్పొరేటర్ తో పాటు వెయ్యి కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**ఖమ్మం, నవంబర్ 16(మనం బ్యూరో):** రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కార్యకర్తలపై పెట్టించిన అక్రమ కేసులను ఎత్తివేపిస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మన ఓట్లపై గెలిచి చల్లుకున్న కుంకాలు ఆరకముందే పార్టీ ఫిరాయించడమే కాకుండా దౌర్జన్యంగా ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం దుర్మార్గమన్నారు. ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని కైకొండాయిగూడెం 1 డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, సుమారు వెయ్యి కి పైగా కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒక్క మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్లుగా తెలుపుతున్నారని అన్నారు. డిసెంబర్ 9వ తారీఖున రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కేసుల విషయంపై తాను ,తుమ్మల ,భట్టి అనేక వేదికలపై కార్యకర్తలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట చేసిన వాగ్దానాలను ఒక్క అడుగు కూడా వెనక్కి వేసేది లేదన్నారు.

విచారణ చేపించి అక్రమ కేసులు అన్నింటిని ఏ విధంగా డ్రాప్ చేపించాలో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా 12 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తుమ్మలను, పాలేరులో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా మీ మీ పరిచాయాలను బట్టి బంధువులు, ఫ్రెండ్స్, శ్రేయోభిలాషులతో మాట్లాడి కాంగ్రెస్కు ఓట్లు వేయించే ప్రయత్నం చేయాలన్నారు. తుమ్మల మాట్లాడుతూ.. నా అభిమతం ఎప్పుడు అభివృద్ధేనన్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తనకు ఇష్టం ఉండదన్నారు. రాజకీయాలు విధానపరంగా ఉండాలే తప్ప దాడులు చేసుకునేలా ఉండకూడదన్నారు. మంచి రోజులు రాబోతున్నాయని ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. పొంగులేటి.. తుమ్మల వేరు కాదని మేమిద్దరం ఒక్కటే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు బాలసాని లక్ష్మీనారాయణ, మండల నాయకులు కన్నేటి వెంకన్న, బైరు హరినాథ్ బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, స్థానిక నాయకులు నాగాటి రాజు, భూక్య ఉపేందర్ ,శీలం వెంకన్న ,సిహెచ్ వీరస్వామి, అక్కిరామయ్య పందుల శివరాం రామయ్య , నాగయ్య , ఎల్ వెంకన్న, సంపేట ఉపేందర్, గిరి,గంగావత్, శ్రీనివాస్, షేక్ సబిక్ , బి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ అమలుచేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ వి.పి. గౌతమ్**



**పల్లె తెలంగాణ /ఖమ్మం, నవంబర్ 16:** ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ అమలుచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ కొనిజెర్ల మండలం తనికెళ్ల, చింతకాని మండలం వందనం, రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామాల్లో ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన, ఓటరు స్లిప్పులో పోలింగ్ బూత్ పేరు, క్రమసంఖ్య, పార్ట్ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్పు గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్పుతో పాటు, ఓటరు గైడ్, సి విజిల్ యాప్ పై రూపొందిన కరపత్రాన్ని ఇవ్వాలన్నారు. ఎవరి ఓటరు స్లిప్పు వారికే ఇవ్వాలని, రశీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు వేసే విధానం, నైతికతతో, స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుచేసేలా అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ గురించి అవగాహన కల్పించి, యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చైతన్యం తేవాలన్నారు. సి విజిల్ యాప్ బ్యానర్లు గ్రామాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని వయోవృద్ధులను పలకరించి, ఓటు ఉన్నది, ఎక్కడ ఉన్నది అడిగి తెలుసుకున్నారు. డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటుహక్కును న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ నెల 30న పోలింగ్ తేదీ నాడు జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కొనిజర్ల, చింతకాని, రఘునాథపాలెం మండల తహసీల్దార్లు తఫజుల్ హుస్సేన్, రమేష్, విల్సన్, ఎంపిడివోలు మహాలక్ష్మి, శ్రీనివాస్, రామకృష్ణ, రఘునాథపాలెం మండల ఎంఇఓ శ్రీనివాసరావు, తనికెళ్ల పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ, వందనం, పంచాయతీ కార్యదర్శి మహేష్, వి.వెంకటాయపాలెం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

## కాలినడకన బయలుదేరుతున్న స్వాములు



**కారేపల్లి రూరల్, నవంబర్ 16 (మనం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని గంగరం తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్య అనిల్ కుమార్ స్వామి( స్మైలీ నెట్వర్క్ కారేపల్లి) ఆధ్వర్యంలో 43 మంది గురు స్వాములు గురువారం గంగారాం తండా నుంచి కాలినడకన భద్రాచలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అనిల్ స్వామి మాట్లాడుతూ గ్రామంలో మాలదారులమైన స్వాములము ప్రతి సంవత్సరం కాలినడకన భద్రాచలం వెళ్లి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని తిరిగి వస్తామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వెళుతున్నామని భక్తకోటి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామివారిని పూజిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఎన్నికలని నియమావళిని తప్పనిసరిగా పాటించాలి

**- మండల ఎన్నికల అధికారి చంద్రశేఖర్**



**కారేపల్లి, నవంబర్ 16 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలలో పాల్గొనే రాజకీయ పార్టీలు విధిగా ఎన్నికల నియమాలను పాటించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సింగరేణి మండల ఎన్నికల అధికారి ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు తమ పార్టీల తరఫున ప్రచారం చేసుకుని అవకాశం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో డిజె సౌండ్ లు వినియోగించవద్దని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నియమాలు ప్రకారం ప్రచారం నిర్వహించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని అలాంటి వాటిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కరపత్రాలతో ప్రచారం చేసే రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ప్రచురణ కర్తతో పాటు ఎన్ని కాపీలు ప్రింట్ చేశారో వివరాలు ఉండాలని తెలిపారు. ప్రచార సమయం ముగిసిన తరువాత గ్రామాల్లో ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించినా ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీలు ర్యాలీలు ఊరేగింపులు సభలకు సంబంధించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళి సంబంధించి పాటించాల్సిన నియమాలను అభ్యర్థులతోపాటు వివిధ రాజకీయ పార్టీలకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

# చేరికనేతలకు రాందాస్ అభయ హస్తం


**- ప్రజల అభీష్టాన్ని నెరవేర్చిన భాగం**
**-భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకలు**



**కారేపల్లి రూరల్, నవంబర్ 16 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భాగం నాగేశ్వరరావు కాంగ్రెస్ లో చేరి నమ్ముకున్న ప్రజల అభీష్టాన్ని నెరవేర్చారని, వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం రాత్రి మాదారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాందాస్ నాయక్ కు ఘన స్వాగతం తో మాదారం గ్రామంలోకి స్వాగతం పలికారు. ప్రధాన వీధుల వెంట మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొని రామదాస్ నాయక్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాందాస్ నాయక్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, మాధారం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం స్థానిక నాయకులు ఎన్నిసార్లు విన్నపాలు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. తనను గెలిపించిన వెంటనే నిరుపేదలైన, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ హామీలలో భాగమైన ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణానికి సహకరిస్తామన్నారు. భారీ ఎత్తున మాదారం గ్రామ ప్రజలు కాంగ్రెస్లో చేరడం హర్షించదగ్గ విషయమని, గెలిచే పార్టీ వైపే మాదారం ప్రజలు ఉన్నారన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ హయాంలోనే అందాయని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు సమానంగా అందజేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 30వ తేదీన చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్, నాయకులు సురేందర్ మనియర్, కోటి అప్పారావు, దుగ్గినేని శ్రీనివాసరావు, భానోత్ హీరాలాల్, బానోత్ దేవల నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి బోల్ల రామస్వామి, రాయల రామారావు, భట్టు సంగయ్య, కొల్లి వీరయ్య, షేక్ అప్సర్, షేక్ మజీద్ పాషా, గుగులోతు నాగవేణి, కిలారి అప్పారావు, గుర్రం నరసింహారావు, గుర్రం కిట్టు, టిడిపి నాయకులు కాసాని లక్ష్మీనారాయణ, ఎస్.కె బందే అలి, కొండపల్లి వెంకటేశ్వరరావు, మూడ్ ఈశ్వరి, ధారావత్ వినోద్, సొసైటీ డైరెక్టర్ తోటకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే చేతిని గెలిపించాలి

**- యువకుడికి అవకాశం ఇవ్వండి**
**- జనసేన అభ్యర్థి సంపత్ నాయక్**




**కారేపల్లి, నవంబర్ 16 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రశ్నించే చేతిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, అది కేవలం జనసేనతో సాధ్యమవుతుంది అని వైరా నియోజకవర్గ జనసేన అభ్యర్థి సంపత్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన వ్యక్తిగా ఉస్మానియా యూనివర్సిటీలో అనేక సమస్యలపై పోరాడని, ఇదే పంథాతో వైరా నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తానన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ నాణ్యతను పరిశీలించిన భాగ్యనగర్ తండా యువకుడు పై కేసు పెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం, హైదరాబాదులో ఐదు సంవత్సరాల గిరిజన చిన్నారి అన్యాయంగా మృతి చెందితే గాలికి వదిలేసారని ఆరోపించారు. మదన్ లాల్ కథలు అందరికీ తెలుసని, మిగిలిన అభ్యర్థులు సైతం స్వలాభం కోసం తప్ప ప్రజల కోసం పనిచేసే వారు కాదని ఎద్దేవా చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ గా మారిందన్నారు. అనేక సమస్యలపై ఆధారాలతో అధికారులకు అందచేస్తే బుట్ట దాఖలు చేశారని వాటిని పట్టించుకున్న పోలేదన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నదియా పరిస్థితికి స్పందిస్తున్న దాతలు



**కల్లూరు నవంబర్ 16 (మనం న్యూస్):** మండల పరిధిలోని యర్రబోయనపల్లి గ్రామానికి చెందిన నల్లగట్ల ప్రభాకర్, రమ్య దంపతుల కుమార్తె నల్లగట్ల నదియా(6) ఆరు సంవత్సరాల వయసులోనే 600 షుగర్ లెవెల్స్ తో అనారోగ్య పాలవడంతో ఆర్థిక స్థితిగతులు బాగోలేక కూతుర్ని రక్షించుకునేందుకు తల్లిదండ్రులు దిక్కు తోచని పరిస్థితిలో దాతల కోసం ఎదురుచూస్తున్నారంటూ మనం దినపత్రికలో మా పాపను ఆదుకోండి అంటూ వచ్చిన శీర్షికకు ఒక్కొక్కరుగా దాతలు స్పందించి ఆ చిన్నారిని ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఇంకా ఎవరైనా నదియాకు సహాయం చేయాలనుకునే వారు పూర్తి వివరాల కోసం : 7997565311 సంప్రదించాలని కోరుతున్నారు.

# మధిరలో భట్టి ప్రచారానికి మస్తు జనం

- గ్రామ గ్రామాన జననీరాజనం ఘన స్వాగతం
- ఎన్నికల వేళ బిఆర్ఎస్ కు షాక్..
- మధిరలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు
- భట్టి నీ గెలిపించాలని సిపిఐ తెలుగుదేశం శ్రేణుల ప్రచారం
- ట్రాక్టర్ నడుపుతూ జాలిమూడిలో భట్టి వినూత్న ప్రచారం
- నీ వెంటే మేమున్నామంటూ.. కదిలిన వృద్ధులు



**మధిర,నవంబర్16(మనం న్యూస్) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గురువారం మధిర మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి జననిరాజనం లభించింది. అడుగున ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి భట్టి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. నియోజకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న చేరికల పర్వం బిఆర్ఎస్ ను కలవరపరుస్తున్నది. మండలంలోని రామచంద్రపురం, జాలిముడి, మల్లారం, రొంపి మల్లారం, వంగవీడు, కిష్టాపురం, సిరిపురం, వెంకటాపురం, ఆత్కూరు, నక్కలగరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచార నిర్వహించడానికి విచ్చేసిన భట్టి విక్రమార్కకు మంగళ హారతులతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. భట్టి ఎన్నికల ప్రచారంలో జాలిముడి, రామచంద్రపురం ఆత్కూరు గ్రామాలు జనసంద్రంగా మారాయి .కమ్యూనిస్టులు, తెలుగుదేశం శ్రేణులు భట్టి విక్రమార్క కు మద్దతు ప్రకటించి జై కొట్టారు. భట్టి జిందాబాద్.... భట్టి సీఎం అంటూ హోరెత్తిన నినాదాలతో ప్రచారం చేసిన గ్రామాలు మార్మోగాయి. ఎన్నికల ప్రచార ర్యాలీలో మహిళలు, యువత, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా నీ వెంటే మేమున్నామంటూ వృద్ధులు సైతం భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం విశేషంగా కనిపించింది.

**ప్రజా సమస్యలు పరిష్కరించాలన్న సోయుందా?**

అధికారంలో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించాలన్న సోయి సీఎంకు ఉందా? నీకు ఉందా? అంటూ కమల్ రాజు పై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు కావలసిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సంతకం పెట్టిన హామీ పత్రాన్ని ఇంటింటికి పంపించాను. ఇట్లాంటి హామీలు ఇచ్చి సంతకం పెట్టే దమ్ము మీకుందా? అంటూ నిలదీశారు. రామచంద్రపురం లో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని, నల్లవాగు డొంక రోడ్డుకు మూడు లక్షలు మెటల్ రోడ్డు మంజూరు చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పక్క రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఏమున్నదని కమల్ రాజు ను నిలదీశారు. ప్రభుత్వంలో దశ దిశ నిర్దేశం చేసి నాయకుడు మధిరకు కావాలన్నారు. కాంగ్రెస్ కట్టిన సాగునీటి ప్రాజెక్టుల తోనే రైతులకు సాగునీరు అందుతుందన్నారు. మల్లారం గ్రామంలో స్మశాన వాటిక వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంపద ప్రజలకు పంచే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తండ్రి గెలుపు కోసం తనయుల ప్రచారం



**కల్లూరు నవంబర్ 16( మనం న్యూస్):** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సత్తుపల్లి శాసనసభ్యులు,బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం ఆయన తనయులు సండ్ర భార్గవ్, తేజ లు మండల కేంద్రంలోని శాంతినగర్ నందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులను, కార్యకర్తలను, ఓటర్లను కలుసుకొని మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాలుగా ఆదరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,ఆయన చేసిన సేవలను గుర్తించి జరగబోయే ఎన్నికల్లో నాలుగోసారి గెలిపించాలని కోరారు. తన తండ్రి ఇంటి వద్ద కంటే నియోజకవర్గంలోనే ఎక్కువ సమయం గడిపారని అన్నారు. విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపైనే పోరాడే వారని, ఆయన పనితీరు మెచ్చి నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయాన్ని అందించారని మరొక్కమారు అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేసిన బిఆర్ఎస్ మేనిఫెస్టో సామాన్యుల నుండి అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం చేసేలాగా రూపొందించారని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నియోజకవర్గంలో సండ్ర వెంకటవీరయ్యను గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉందని మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించాలని కోరారు. రైతు సమన్వయ మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ శాంతినగర్ లో తనయుల ఇంటింటి ప్రచారం

## వేడుకలా విస్తృతంగా ప్రచారం చేసిన : సండ్ర భార్గవ్, తేజ

## నియోజకవర్గ అభివృద్ధి కొనసాగింపు కు మళ్ళీ సండ్ర గారిని గెలిపించండి.



**కల్లూరు టౌన్ నవంబర్ 16(మనం న్యూస్):** కల్లూరు శాంతి నగర్ లో సత్తుపల్లి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి , ప్రజా నేత సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ వారి తనయులు సండ్ర భార్గవ్, తేజ లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్ర భార్గవ్, తేజ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు సండ్ర ని, నియోజకవర్గాన్ని ఆయన కుటుంబంగా , ప్రజలే వారి కుటుంబ సభ్యులు గా చూసే సండ్ర ని అఖండ మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధి నీ మరింత ముందుకు తీసుకుపోయే అవకాశం మళ్ళీ ఇవ్వాలనీ శాంతి నగర్ లో ప్రతి ఓటర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కేసీఅర్ ప్రభుత్వం యావత్ తెలంగాణ సమాజానికి శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో రై.స.స. మండల కన్వీనర్ డా,, లక్కినేని రఘు, బీ అర్ ఎస్ నాయకులు బొప్పన రామారావు, ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, బి అర్ ఎస్ మండల సెక్రటరీ కొరకొప్పు ప్రసాద్, వార్డు సభ్యులు కొత్తపల్లి. వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి స్వరూప రమేష్, మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, మాజీ ఎంపీపీ జొన్నల గడ్డ గోపాల స్వామి, నాయకులు కొండూరు కిరణ్ కుమార్, నాయకులు యంగల వెంకటేశ్వర్లు, యంగల పెంటయ్య, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, బాబురావు, అప్పారావు, మల్లాది బసవయ్య స్వామి., ఖమ్మంపాటి బాలస్వామి, మాతిపోగు రాము, శాంతి నగర్ యూత్ , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కారు గుర్తుపై ఓటు వేస ' ఒక్క అవకాశం నాకు ఇవ్వండి

- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే మధిర అసెంబ్లీపై కూడా గులాబీ జెండా ఎగరేస్తాం

- ఎర్రుపాలెం మండలంలో ప్రారంభమైన లింగాల కమల్ రాజు ఎన్నికల ప్రచార కార్యక్రమం



**ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపవరం గ్రామం నుండి గురువారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు మండలంలోని భీమవరం ఎస్సీ కాలనీలో భారీగా జనాలు తరలివచ్చి లింగాల కమల్ రాజు కి ఘన స్వాగతం పలికారు. అసెంబ్లీ ఎన్నికల్లో భీమవరం ఎస్సీ కాలనీ నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజుకు ఓటు వేసి గెలిపిస్తామని తమ ఎమ్మెల్యేగా అయిన తర్వాత తమ గ్రామానికి కూడా దళిత బందును వచ్చే విధంగా కృషి చేయాలని స్థానిక గ్రామ ప్రజలు లింగాల కమల్ రాజు ని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పాల్గొని కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క గారిని గెలిపించిన మధిర అభివృద్ధి కోసం ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారానికి చేసింది శూన్యమని ఈ ఒక్కసారి కారు గుర్తుపై ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ నే అని మధిర అసెంబ్లీపై కూడా ఎక్కడ ప్రజలందరి సహకారంతో గులాబీ జెండా ఎగరేస్తామన్నారు.

## జాతీయ స్థాయి మధిర భాలోత్సవ్ - 2023 లో మెరిసిన జి.వి. అకాడమి విద్యార్థులు

**అభినందించిన పాఠశాల చైర్మన్ గోపీచంద్ వెంపటి.**




**మధిర,నవంబర్16(మనం న్యూస్) :** నంబర్ 13 మరియు 14 వ తారీఖులలో మధిర రామభక్త సీతయ్య కళాపరిషత్ వారు నిర్వహించిన జాతీయ స్థాయిభాలోత్సవ పోటీలలోమధిర జివి ఆకాడమి విద్యార్థులు ఎనిమిది బహుమతులు సాధించారని పాఠశాలలు ప్రస్సపాల్ బి. శ్రీనివాసరావు తెల్పారు .జూ నియర్ ప్యాన్స్ విభాగంలో యూకేజీ చదువుతున్న పరమేశ్వర్ లిఖిత్ మొదటి బహుమతి జూనియర్స్ ఏకపాత్రాభినయం లో జె మోక్షిత్ కృష్ణ ద్వితీయబహుమతి,సినియర్స్ నీతి పద్యాలు మరియు జాన పద నృత్యంలో 9వ తరగతి విద్యార్థిలు రెండు తృతీయ బహుమతులు సాదించింది. నీ సత్తా చాటుకో సీనియర్స్ విభాగంలో ఎంపీ ప్రణీత్ కన్సోలేషనుహుమతి. జూనియర్స్ నీ సత్తా చాటుకో విభాగంలో 8వ తరగతి విద్యార్థి సుజిత్ కుమార్ కకు కన్సలేషన్ బహుమతి సాధించాడు. ఈవి ద్యార్థులను, వీరికి తర్ఫీదు ఇచ్చిన . సిహెచ్‌నీలిమ వ్యాయమ ఉపాధ్యాయుని సిహెచ్, ప్రసాద్ ఇంగ్లీష్ టీచర్ ని పాఠశాల చైర్మన్ గోపిచంద్. వెంపటి ప్రత్యేక అభినందనలు తెల్పారు. – ఈ. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్రీనివాసరావు బ్రాంచ్ హెడ్ ఎస్ రాజేశ్వరి, ఎండి. నహర్ సుల్తానా మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు అభినందించారు.

# నేను బ్రతికున్నంత వరకు పాలేరు నియోజకవర్గానికి సేవ చేస్తాను : ఎమ్మెల్యే కందాళ..

## - గులాబీ మయమైన గోరిలపాడు తండా , పెరిక సింగారం

పార్టీ





**కూసుమంచి , నవంబర్ 16 ( మనం న్యూస్ )** :నన్ను నాయకులు మోసం చేసిన, నన్ను నమ్ముకున్న నా జనం నన్ను మోసం చెయ్యరు అని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు, రాజు తండా, తుమ్మల తండా, మల్లయ్య గూడెం ,హత్య తండా, గోరీలపాడుతండా , గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కూసుమంచి మండలం గోరీలపాడు తండా, ఒంటిగుడిసె తండా ,తుమ్మల తండా,చాంప్ల తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది నాయకులు నన్ను మోసం చేసినారని, చేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు, కానీ నన్ను నమ్ముకున్న ప్రజలు ,నేను నమ్ముకున్న ప్రజలు, నన్ను ఎన్నటికీ మోసం చేయరని చేయడం లేదని అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారు, ఈనెల 30వ తారీఖున జరిగి ఎన్నికల్లో , కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించాలని కందాల ప్రజలకు పిలుపునిచ్చారు, కందాల ప్రచారం సందర్భంగా గ్రామాలన్నీ గులాబీమయం అయినాయి ,మంగళ హారతులతో, డప్పు వాయిద్యాలతో ,కోలాటంతో , డాన్సుతో, ఆటలతో పాటలతో , ప్రజలు కందాలకు బ్రహ్మరథం పట్టినారురు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూరి బేబీ , మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు, చంద్రావతి,మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ , పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య , ఆసిఫ్ భాష, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ,గంగ బండ తండ సర్పంచి కిషన్, నేలపట్ల ఎంపీటీసీ దోమల సంతోషం, దోమల వెంకయ్య, జీవన్ లాల్, పాలేరు ఉపేంద్ర చారి, చాట్ల పరుశురాం , రాయబారం రమేష్, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చిన జగ్మల్ తండా వాసులు

**కూసుమంచి , నవంబర్ 16 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం లోక్యాతండా పంచాయితీ జగ్మల్ తండాకు చెందిన గిరిజనులు అధికార బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. తండాల్లోని సుమారు 50 కుటుంబాలకు పైగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడియా సెట్రామ్ నాయక్, జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, వార్డు మెంబర్ జర్పుల వెంకన్న, లింబ్యా ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస రెడ్డిని గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ చేరినవారందరికీ పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**లోక్య తండా నుంచి 10 కుటుంబాలు**



కూసుమంచి మండలం లోక్యతండా గ్రామానికి చెందినమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడియా సెట్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ వడ్తియా రాజు జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారందరికీ పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రజల దృష్టి కాంగ్రెస్ వైపే :మట్టా రాగమయిదయానంద్

## - ఘన స్వాగతం పలికిన పుల్లయ్య బంజరు గ్రామస్తులు

**కల్లూరు నవంబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన మహిళా అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పుల్లయ్య బంజరలో పెద్ధబోయిన నరసింహారావు, పెద్దబోయిన సాయి ఆధ్వర్యంలో మట్టా రాగమయి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రమ్మ రదం పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని అన్నారు.ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, నున్నా రామకృష్ణ, పసుమర్తి చందర్రావు, లక్కినేని రమేష్ తోటకూర రామకృష్ణ, ప్రభాకర్ చౌదరి, దారా రంగా ( కాంగ్రెస్ రంగా ), ఏనుగు సత్యంబాబు, నోటి కృష్ణారెడ్డి ,శివకుమార్ నాయక్, కె.వి.ఆర్ , పాపబత్తిని నగేష్, విజయరాజు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి మంగపతి, ఉస్మాన్ ,పుల్లయ్య బంజర గ్రామం నాయకులు పెద్ద బోయిన నరసింహారావు, పెద్ద బోయిన సాయి ,ఇష్టం శెట్టి ఏడుకొండలు ,మాడిశెట్టి



శ్రీనివాసరావు , రాచబంటి శ్రీను, బుర్రి వీరయ్య , బుర్రి లక్ష్మణ్,ఆర్ శ్రీనివాసరావు (వైయస్సార్) బోబోలు కృష్ణయ్య, బుర్రి లక్ష్మయ్య, శ్రీను ,వెంకటేశ్వరరావు ,తండు రాములు, బొబ్బోలు రమేష్ , కాంగ్రెస్ పార్టీ అభిమానులు ,నాయకులు, కార్యకర్తలు ,మహిళలు పాల్గొన్నారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే గా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి

## ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం



**ఎర్రుపాలెం, నవంబర్ 16 ( మనం న్యూస్) :** ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు.కారు గుర్తుపై ఓటేసి కేసిఆర్ సంక్షేమ పథకాలకు మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. ఎర్రుపాలెం మండలం, భీమవరం గ్రామంలో గురువారం కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ నే అని మధిర అసెంబ్లీ ఎమ్మెల్యేగా నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఓటర్లను ఆయన కోరారు. ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, రైతన్నలకు ఉచిత విద్యుత్తు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించామని గుర్తు చేశారు.

# పాలేరులో బహుజన బిడ్డను గెలిపిద్దాం ...

# పాలేరును విముక్తి చేద్దాం ...

## బీఎస్పీ నేత గట్టు సింగారం చరణ్



**కూసుమంచి , నవంబర్ 16 ( మనం న్యూస్ ) :** పాలేరు నియోజకవర్గంలో బహుజన బిడ్డను గెలిపించాలని , పాలేరును విముక్తి చేయాలని, బీఎస్పీ పాలేరు నియోజకవర్గ నేత గట్టు సింగారం చరన్ ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు, కూసుమంచి మండలంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నా ఆయన, గురువారం సాయంత్రం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన మీటింగ్లో మాట్లాడుతూ, ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలో బీసీల ఓట్లు లక్ష ఇరవై వేలు ఉన్నాయని, అందుకే బీసీ బిడ్డను గెలిపించాలన్నారు, విద్య ,వైద్యం ,ఉద్యోగ అవకాశాలు కల్పించని పార్టీలను ఓడించాలన్నారు, అనంతరం గడపగడపకు తిరిగి ఓట్లు అడిగినారు ,బొట్లు పెట్టినారు, ప్రజల దీవెనలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని పంటలు కాపాడాలి

- వంద కోట్ల నష్టం జరగకుండా నివారించాలి - రైతులు ఆందోళన
- డిఈ కి వినతి పత్రం - నవంబర్ 18 మహా ధర్నా
- 20 నుంచి రైతు దీక్ష - వైరా నియోజకవర్గ అభ్యర్థులు ప్రత్యక్షం గా పాల్గొన్నాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**వైరా, నవంబర్ 16(మనం న్యూస్ ):** వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ఉన్న తమ పంటలు ఎండిపోకుండా కాపాడాలంటూ రైతులు ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరా ఐబీ డిఇ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు . తమ వరి పంట పొలాలు నుంచి వరి దుబ్బులు తీసుకువచ్చి అధికారులుకు తమ పంట పరిస్థితి వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిఇ శ్రీనివాసరావు కు రైతులు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా సోసైటి మాజీ చైర్మన్ తాతా రంగారావు మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో ఇరవై వేల ఎకరాల్లో వరి పంట ఒక్క తడి అందిస్తే 100 కోట్లు రూపాయలు విలువ అయిన పంట రైతు చేతికి వస్తుందని లేకపోతే రైతులు చేతి నుండి ఖర్చు చేసిన 50 కోట్లు రూపాయలు తోపాటు శ్రమ కూడా కోల్పోతారని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు , అధికారులు , ప్రజా ప్రతినిధులు దృష్టి కి తీసుకు వెళ్ళిన సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.వైరా రిజర్వాయర్ లో ప్రస్తుతం ఉన్న 10 అడుగులు నీరు విడుదల చేయవద్దనే ప్రభుత్వ ఆదేశాలు విరమించుకోవాలి అని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కు వినియోగించిన నీటి కి ప్రత్యామ్నాయం గా సాగర్ జలాలు ఒక్క టియంసి వైరా రిజర్వాయర్ కు తక్షణమే విడుదల చేయాలని కోరారు. సాగునీట విడుదల రెండు రోజుల ఆలస్యం అయిన రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. సన్న, చిన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రత్యక్ష రైతు ఉద్యమ కార్యాచరణ కు నిర్ణయం తీసుకున్నాం అని చెప్పారు .నవంబర్ 18 న వైరా ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులు మహా ధర్నా,20 న రైతు దీక్ష జరుగుతుందని తెలిపారు.రైతులు తోపాటు వైరా నియోజకవర్గం నుంచి వివిధ రాజకీయ పార్టీలు తరపున ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా రైతు ఉద్యమం లో ప్రత్యక్షంగా పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూసలపాడు సోసైటి చైర్మన్ గాలి శ్రీనివాసరావు, వైరా సోసైటి డెరైక్టర్ వనమా చిన్న సత్యనారాయణ, సుంకర సుధాకర్,మల్లెంపాటి రామారావు, పారుపల్లి కృష్ణారావు,గొల్లపూడి , హరినాధబాబు,పైడిపల్లి సాంబశివరావు,హరి వెంకటేశ్వరరావు, , కురుగుంట్ల శ్రీనివాసరావు, జాలాది గోపాల్ రావు, సైదులు, బెజవాడ వీరభద్రం, కామినేని రవి,పల్లెబోయిన కృష్ణ, బొడు బాబు, తూము సుధాకర్,బాజోజ్జ రమణ , మేడా శరబంధి, కోడూరి సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు,ద్రోణాదుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెట్టించిన..అక్రమ కేసులను ఎత్తివేపిస్తా

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం
- సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కైకొండాయిగూడెం కార్పొరేటర్తో పాటు 4, వందల కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక




**ఖమ్మం రూరల్:** రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కార్యకర్తలపై పెట్టించిన అక్రమ కేసులను ఎత్తివేపిస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మన ఓట్లపై గెలిచి చల్లుకున్న కుంకాలు ఆరకముందే పార్టీ ఫిరాయించడమే కాకుండా దౌర్జన్యంగా ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం దుర్మార్గమన్నారు. ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని కైకొండాయిగూడెం 1 డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, 4 వందల కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒక్క మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్లుగా తెలుపుతున్నారని అన్నారు. డిసెంబర్ 9వ తారీఖున రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కేసుల విషయంపై తాను ,తుమ్మల ,భట్టి అనేక వేదికలపై కార్యకర్తలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట చేసిన వాగ్దానాలను ఒక్క అడుగు కూడా వెనక్కి వేసేది లేదన్నారు. విచారణ చేపించి అక్రమ కేసులు అన్నింటిని ఏ విధంగా డ్రాప్ చేపించాలో చర్యలు చేపట్టడం జరుగుద్దన్నారు. ఇంకా 12 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తుమ్మలను, పాలేరులో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా మీ మీ పరిచాయాలను బట్టి బంధువులు, ఫ్రెండ్స్, శ్రేయోభిలాషులతో మాట్లాడి కాంగ్రెస్కు ఓట్లు వేయించే ప్రయత్నం చేయాలన్నారు. తుమ్మల మాట్లాడుతూ.. నా అభిమతం ఎప్పుడు అభివృద్ధిని గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తనకు ఇష్టం ఉండదన్నారు. రాజకీయాలు విధానపరంగా ఉండాలే తప్ప దాడులు చేసుకునేలా ఉండకూడదన్నారు. మంచి రోజులు రాబోతున్నాయని ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. పొంగులేటి.. తుమ్మల వేరు కాదని మేమిద్దరం ఒక్కటే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు బాలసాని లక్ష్మీనారాయణ, మండల నాయకులు కన్నేటి వెంకన్న, బైరు హరినాథ్ బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, స్థానిక నాయకులు నాగాటి రాజు, భూక్య ఉపేందర్ ,శీలం వెంకన్న ,సిహెచ్ వీరస్వామి, అక్కిరామయ్య పందుల శివరాం రామయ్య , నాగయ్య , ఎల్ వెంకన్న, సంపేట ఉపేందర్, గిరి,గంగావత్, శ్రీనివాస్, షేక్ సబిక్ , బి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోపె చిన్న ముత్తయ్య ని ఆదుకుందాం ...



**కూసుమంచి , నవంబర్ 16 ( మనం న్యూస్ ) :**

కూసుమంచి గ్రామానికి చెందిన గోపె. చిన్నముత్తయ్య గ్రామ పంచాయితీలో పారిశుధ్య కార్మికుడు.. గత సంవత్సరం పైగా కిడ్నీ సంభందిత వ్యాధి ( కిడ్నీ పక్కన క్యాన్సర్ కణితి )తో బాధ పడుతున్నరు.. ఇటీవల ఇబ్బంది ఎక్కువ కావడంతో ఖమ్మంలోని పల్స్ హాస్పిటల్ లో చికిత్సకు చేరారు.. డాక్టర్ లు శస్త్ర చికిత్స చేయాలని, ఒక కిడ్నీ తొలగించాలని సూచించారు.. వైద్య ఖర్చులు నిమిత్తం మొత్తం కలిపి 4లక్షల వరకు అవుతుంది.సాధారణ కార్మికుడు 10 కె లోపు నెల జీతం పొందే కార్మికుడికి ఇది పెద్ద ఆపద.. ముత్తయ్య కుమారులిద్దరు ఒకరు ఆటో డ్రైవర్, మరొకరు హమాలీ పని చేసుకుంటారు.. ఇల్లు తప్ప ఇతర ఆదాయవనరులు ఏవిలేవు... మనందరికీ పరిచయస్తుడు అయిన ముత్తయ్య ని కష్టకాలంలో ఆదుకుందాం అని గ్రామ ప్రజల ముందు ఇతని కష్టాన్ని ముందు ఉంచే ప్రయత్నం..???? సహాయం చేయ దలచుకున్న వారు. వారి కుమారుడు గోపె.రవి కి అందచేయవచ్చు.. లేదా వారి ఫోన్ పే/జీ పే: ౦9180960848612 కు పంపవచ్చు. దయచేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ప్రజా దేవుళ్లను వేడుకుంటున్నారు, ఆపద్బాంధవులని అడుగుతున్నారు, మనసున్న మారాజులు సాయం చేయాలని కోరుతున్నారు.

# సండ్ర ప్రచారాన్ని విజయవంతం చేద్దాం

## గ్రామసర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్

## బిఆర్ఎస్ యువనాయకులు పోట్రు ప్రవీణ్



**కల్లూరు నవంబర్ 16 (మనం న్యూస్):**

యర్రబోయినపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 9 గంటలకు సత్తుపల్లి శాసనసభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రజలందరూ అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ యువనాయకులు పోట్రూ ప్రవీణ్ గ్రామస్తులను కోరారు. సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ఎస్ గ్రామకార్యకర్తలు సహకారంతో ఇంటింటికి తిరిగి సండ్ర వెంకటవీరయ్య గ్రామానికి చేసిన అభివృద్ధి,బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బి ఆర్ ఎస్ మానిఫెస్టో లోని సంక్షేమ పథకాలను ప్రజలకి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మినేని నరసింహారావు,కొంగల లేహం, జెట్టి మురళి,జెట్టి శంకర్, పోట్రు రామకృష్ణ,కాకర్ల రామకృష్ణ,నల్లగట్ల పంతులు,జెట్టి రామారావు, నల్లగట్ల లక్ష్మయ్య, నల్లగట్ల తిరుపతిరావు, ముళ్లపాటి కుమార్ బాబు,ఏసోబు, బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన





**పినపాక, నవంబర్ 16 (మనం న్యూస్ ) :** విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమంను పినపాక జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దారు వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ (మాదిరి ఎన్నికలు) నిర్వ హించారు. ప్రిన్సిపల్ శేషుబాబు అధ్యక్షతన ఈ మాదిరి ఎన్నిక నిర్వహించగా 4గురు విద్యార్థులు ఎమ్మెల్యే గా పోటీ చేశారు. మిగిలిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం అత్యధిక ఓట్లు సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యేగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదిరి ఎన్నికల నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని స్లీప్-2023 ఆధ్వర్యంలో నిర్వహించినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేగా గెలవాలని మేడారంలో ప్రత్యేక పూజలు



**కరకగూడెం, నవంబర్ 16 (మనం న్యూస్) :** రేగా వీరాభిమాని ఇల్లందుల శివశంకర్ (సిద్దు) తండ్రి సత్యనారాయణ 2023 జరుగు శాసనసభ ఎన్నికలలో రేగా కాంతారావు అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆదివాసి ఆరాధ్య దైవం సమ్మక్క సారక్క మేడారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న ఇల్లెందుల సత్యనారాయణ శ్రీనమ్మ చిన్న కుమారుడు శివశంకర్ బీఫార్మసీ పూర్తి చేసుకుని ఎం ఫార్మసీకి ప్రిపేర్ అవుతూ తమ అభిమాన నాయకుడు కచ్చితంగా గెలవాలని యువతకు ఎంతో ఆదర్శంగా నిలబడే నాయకున్ని పినపాక నియోజకవర్గం ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ తల్లి ఆశీర్వాదం ఎప్పుడు రేగ మీద ఉండాలని తెలిపారు. మూడోసారి శాసనసభ సభ్యునిగా గెలిచి మంత్రిగా పినపాక నియోజకవర్గం లో తిరగాలని పినపాక ప్రజల తరఫున కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసుకున్న తర్వాత మరల మేడారం వచ్చి తల వెంట్రుకలు ఇస్తానని మొక్కుకున్నారు.

## మా మద్దతు కాంగ్రెస్ కే : టీడీపీ

**దమ్మపేట, నవంబర్ 16 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో నాయుడు చెన్నారావు ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈసమావేశంలో నిన్నటి నుంచి తెలుగుదేశం పార్టీ టిఆర్ఎస్ పార్టీకి మద్దతిస్తున్నట్టు వాట్సఅప్ గ్రూపుల్లో వచ్చినటువంటి చంద్రబాబు నాయుడు గారి పేరు మీద ఉన్నటువంటి టేక్ లెటర్ ఒకటి వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేస్తా ఉంది దీనికి ప్రధాన కారకులైన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈ దొంగ లెటర్ ని టోల్ చేస్తా ఉన్నారు ఇది మంచి పద్ధతి కాదు మరోసారి ఫోన్లలో వాట్సప్ గ్రూపులలో ట్రోల్ చేస్తే వారిపై పోలీస్ కేసులు పెడతామని దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ హెచ్చరించింది టిఆర్ఎస్ పార్టీ జనంతో గెలవడం చేతకాక దొంగ లెటర్లు సృష్టించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిమానులను అయోమయాన్ని గురిచేస్తున్నారు కావున దొంగ లెటర్ ఫార్వర్డ్ చేసినటువంటి వ్యక్తులపై పోలీసు కేసులు పెడతామని హెచ్చరిస్తూ ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం మండల ప్రధాన కార్యదర్శి చందా సుబ్బారావు నాగు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు కబ్జా కావొద్దు అంటే బీఎస్పి రావాలి





- కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

- ఖాళీ స్థలంలో బోర్డులు పెట్టొద్దంటే బీఎస్పీ కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 16 (మనంప్రతినిధి) :** ప్రభుత్వ స్థలాలు కబ్జా కావొద్దంటే బీఎస్పీ రావాలని, భూ యజమానుల ఖాళీ స్థలాల్లో ప్రభుత్వ బోర్డులు పెట్టొద్దంటే బీఎస్పి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఎస్పి కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా గురువారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 32, 33, 34, 36 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. వినూత్న రీతిలో టైలర్ షాప్ కు వెళ్లి వారితో మమేకమవుతూ టైలరింగ్ మిషన్ తొక్కుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతు మార్కెట్ ఉన్న చోటికి వెళ్లి అక్కడ వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్క రైతును పేరుపేరునా పలకరించారు. తాము ఉన్నామో..? పోయామో... ? పట్టించుకోని నాయకులు ఉన్న ప్రస్తుత తరుణంలో బీఎస్పీ తరఫు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్ రావడం పట్ల వ్యాపారులు ఒకింత ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకున్ని ఖచ్చితంగా గెలిపించుకొని తీరుతామని ప్రతిజ్ఞ బూనారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కాజేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. వారి అక్రమాలకు,భూ దోపిడిని అడ్డుకున్నది తాను ఒక్కడినేనని చెప్పారు. కొత్తగూడెంలో ప్రభుత్వ స్థలాలను ఇంచు కూడా కబ్జా కాకుండా కాపాడాలంటే అది బీఎస్పితోనే సాధ్యమన్నారు. అదేవిధంగా ఎంతో కష్టపడి సంపాదించుకున్న ఇంటి ఖాళీ స్థలాల్లో అధికారం ఉందనే మదంతో ప్రభుత్వ బోర్డులు పెడతానంటే కుదరదని అన్నారు. స్వచ్ఛమైన, న్యాయమైన, సుపరిపాలన కావాలంటే అందుకు బీఎస్పి ఒకటే ప్రత్యామ్నాయమని అన్నారు. ప్రజలు కూడా ఈ సారి ఎన్నికల్లో బీఎస్పీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,సాయి,అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్, గురువే అనిల్ కుమార్, మేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను గుర్తించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండేరు రాము



**పినపాక, నవంబర్ 16(మనం న్యూస్ ) :** దళితులను గుర్తించి వారి ఆర్థిక అభివృద్ధికి దళిత బందు ద్వారా సహాయం అందించిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమే అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేరు రాము అన్నారు. గురువారం పినపాక మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో దళితవాడలో బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండేరు రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పినపాక నియోజకవర్గం నందు నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో వాగ్దానం చేసిన పైలెట్ ప్రాజెక్ట్ కొనసాగించుట, విధి విధానాలు అధికారులకు వస్తే దళితులకు అందించే సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది . కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సభ్యులు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### భద్రాచలం అభివృద్ధి చేసి ఉంటే

# డబ్బులు పంచకుండా ఓట్లు అడగగలరా

### వీరయ్య, వెంకట్రావు లకు సిపిఎం సూటి ప్రశ్న

**భద్రాచలం, నవంబర్ 15 ( మనం న్యూస్ )** భద్రాచలం ను అభివృద్ధి చేసి ఉంటే డబ్బులు పంచకుండా కాంగ్రెస్ అభ్యర్థి పొధం వీరయ్య, గాని టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గాని ఓట్లు అడగగలరా అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ సూటిగా ప్రశ్నించారు. మనుబోతుల చెరువు కాలనీలో సున్నం గంగ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ సిపిఎం ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అయినప్పటికీ ఎంపీ ప్రతిపక్షమే అయినప్పటికీ సున్నం రాజయ్య కుంజా బుజ్జి మీడియం బాబురావు ముర్లఎర్రయ్యరెడ్డి గార్ల హయాంలో జరిగిన అభివృద్ధికి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇద్దరు టిఆర్ఎస్ ఎంపీలు హయాంలో చేసిన అభివృద్ధికి ఏమైనా పొంతన పోలిక ఉందా దీనిపై బహిరంగ చర్చకు రావడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. భద్రాచలం అభివృద్ధి కావాలంటే సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు పోరాటాల ద్వారా నిధులు అభివృద్ధి పనులు తీసుకురాగలుగుతారని అలాంటి పోరాట పటిమ చిత్తశుద్ధి భద్రాద్రి పై ప్రేమ సిపిఎం పార్టీకి ఉన్నాయని అనేకసార్లు రుజువైంది. పేద మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న నివసిస్తున్న కాలనీలన్నీ సిపిఎం హయాంలో ఏర్పడినవి అని వేలాది కుటుంబాలు అందులో సేద తీరుతున్నాయని కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీల హయాంలో కాలనీలు ఏమైనా ఏర్పడి ఉంటే చెప్పాలని ప్రశ్నించారు.. కోట్లాది రూపాయలతో విద్య వైద్యం రోడ్లు త్రాగునీరు సాగునీరు విద్యుత్తు సౌకర్యాలు కల్పించి ఉంటే అది సిపియం హయాంలోనే జరిగిందని అన్నారు. మీటింగ్ జరుగుతున్న మనుబోతుల చెరువు ప్రాంతం అభివృద్ధి విషయంలో సిపిఎం కంటే మించి ఎవరైనా అభివృద్ధి చేసి ఉంటే కాలనీ ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని కోరారు. గతంలో సిపిఎం ప్రజాప్రతినిధుల బాటలోనే నడవగలిగే,పోరాటపటిమ ఉన్న కారం పుల్లయ్యను సిపిఎం అభ్యర్థిగా నిలిపిందని, ఆయన గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం పై ఓట్లు వేసి గెలిపించాలని భద్రాచలం ప్రజలను కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్, సీనియర్ నాయకులు ఆవుల శ్రీరాములు, రాజలింగం, శాఖ కార్యదర్శులు అన్నం లక్ష్మీనారాయణ, రమణ, సక్కుబాయి, నాగమ్మ, చిట్టెమ్మ, బంటు రామకృష్ణ, వైష్ణవిచంద్రిక, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు..

# మండలంలో మెచ్చ ప్రచారం

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతా..

ప్రభుత్వ విప్ రేగా..



**కరకగడం, నవంబర్ 16 (మనం న్యూస్) :** కరకా గూడెం మండల పరిధిలోని వట్టం వారి గుంపు సిరుమల్ల గ్రామపంచాయతీలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఉకే జగన్నాథం, అప్పారావు, నాగేశ్వరరావు, బాబురావు, బైరిశెట్టి రామారావు, రేగ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతానని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక మండల అధ్యక్షుడు రావుల సోమయ్య సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యోజన నాయకులు సొసైటీ డైరెక్టర్లు సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







**దమ్మపేట, నవంబర్ 16 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట మండలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు దమ్మపేట మండలంలో వేలాది మంది కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు ప్రచారంలో బైక్ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో మెచ్చా నాగేశ్వరరావు కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ లో పాల్గొన్నారు ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సున్నం నాగమణి వాగ్గెల పూజ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు వైసీపీ దారా మల్లికార్జునరావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు పార్టీలోకి చేరికలు దమ్మపేట (మండలం), ఎన్నికల ప్రచారంలో బాగంగా బాలరాజుగుడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు సుమారు 50 కుటుంబాలు గురువారం పార్టీలోకి చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మెచ్చా నాగేశ్వరరావు వారిలో కుర్సం బాబు గారు, శేషు, మహాలక్ష్మి ,సూరమ్మ, రమ్య, సాయమ్మ, వెంకటేష్, దైవ ప్రకాష్ ,జ్యోతి, జోగమ్మ, మోషే తదితర కుటుంబాలు చేరారు.

## నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ కు పాల్వంచ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు





**పాల్వంచ టౌన్, నవంబర్ 16 (మనం న్యూస్) :** పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో 2023-24 కు గాను నాసా వారు నిర్వహించే నాసా స్పెస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ కు పాల్వంచ శ్రీ చైతన్య పాఠశాల నుంచి 33 మంది విద్యార్థులు ప్రాజెక్ట్ లు పంపడానికి అరత సాధించారు. ఈ సందర్బంగా పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఏ.జీ.మ్ జయప్రకాశ్ విద్యార్థులకు నాసా కిట్స్ అందజేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.మ్ జయప్రకాశ్, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వర రావు, సి ఇంచార్జ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ వర్ధిని, పిపిటి ఇంచార్జ శిరీష పాల్గొన్నారు.

## అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

**మణుగూరు (అశ్వాపురం), నవంబర్ 16(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో అశ్వాపురం సిఐ రవీందర్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. మండల ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు... 30 న జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని.. రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా నాయకులను ఎన్నుకోవాలని.. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని పోలీసులు తెలిపి




## ఎం.ఆర్.పి.ఎస్ కి బీజేపీ-జనసేన పార్టీల మద్దతు



**పాల్వంచ టౌన్, నవంబర్ 16 (మనం న్యూస్) :** ఎం ఆర్ పిఎస్,లో కులాలకి ఏ ప్రభుత్వం న్యాయం చెయ్యలేదు , ప్రస్తుతం ఎం ఆర్ పి ఎస్ వర్గీకరణకు బీజేపీ హామీ ఇచ్చింది దానికి ఈ జె ఎస్ పి మద్దతు ఇచ్చింది బి ఆర్ ఎస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన లక్కినేని వనమ కి ఇప్పటి వరకు అవకాశం ఇచ్చారు, ఒక్కసారి నాకు టీఆర్ఎస్ – జె ఎస్ పి కి అవకాశం ఇవ్వండి అని మీడియా మిత్రుల సమావేశంలో ప్రజలని కోరుకున్నారు.

# ఇల్లందు గడ్డ, కాంగ్రెస్ అడ్డా అంటూ..నినాదాలు





**ఇల్లందు, నవంబర్ 16 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీలో గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందు మండలంలో నిమ్రగిగూడెం, పోలారం, పోచారం, కొమరారం, గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య కి కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఇటీవల తెలంగాణా రాష్ట్ర పర్యటనకు వచ్చిన. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో పదుల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ,108 తదితర వైద్య సేవలు అందించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అని, అదేవిధంగా తాను ఎమ్మెల్యే గా ఉన్న హయాంలో నియోజకవర్గానికి 1500లకు పైగా డబుల్ బెడ్ రూమ్ లు తీసుకువచ్చానని, ఈ ఐదేళ్లలో ఇల్లందు నియోజకవర్గానికి ఎన్ని డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేశారో తెలపాలన్నారు. ఇటీవల కాలంలో ఓటమి భయంతో కొంతమంది నాయకులు చేస్తున్నటువంటి చిల్లర మాటలు,వెకిలి చేష్టలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్లమెంట్ ఇంఛార్జి బాణోత్ సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్,ఎంపీటీసీలు బాణోత్ రోజా,మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, ఉప సర్పంచ్ తాటి రాంబాబు, వార్డు సభ్యుడు బాణోత్రాంబాబు, నాయకులు కిన్నెర నర్సయ్య, చెన్నూరి శ్రీను, చెన్నూరికృష్ణ, ఉపేందర్, రాంబాబు, సువర్ణపాక సత్యనారాయణ, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే...







- పినపాక నియోజకవర్గం లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే..
- కాంగ్రెస్ హామీలు నీటిమూటలే..
- మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్ పార్టీ దే...
- చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్ కు వంద ఉంటే.. కాంగ్రెస్ కు ఏమి లేదు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**కరకగూడెం, నవంబర్ 16 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని పోలకమ్మతోగు, రాయనపేట,కౌలురు, గొట్టం అరేం వారి గుంపు, గుంపు,గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా వరి కోత కోస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారితో కాసేపు వరి కోసి, వారితో మాట్లాడి ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, అదేవిధంగా పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సమావేశాలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.సీఎం కేసీఆర్ కి వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 14 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రం లో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలి అని పిలుపు నిచ్చారు. గడ గడపకు మ్యానిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే అన్నారు.కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అని, మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్ పార్టీ ది మాత్రమే అన్నారు.చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్ కు వంద ఉంటే.. చెప్పుకోవడానికి కాంగ్రెస్ కు ఏమి లేదు అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లపాటు ఉద్యమించి, కేంద్రంతో కొట్లాడి సాధించుకొన్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు, తాగునీరు, మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి, రైతుల సర్వతోముఖాభివృద్ధి, మహిళాభ్యున్నతి, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ఇలా ఏ రంగం చూసిన అభివృద్ధిలో ముందుకుపోతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ అభివృద్ధి పరుగులు ఆగకుండా ఉండాలంటే.. అందరూ ఆశించిన బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలంటే ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేయడం ఒక్కటే మార్గం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలు నీటిమూటలేనని, వారికి మాటలు తప్ప చేతలు తెలియవని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. ఇప్పటికే రైతుబీమా తరహాలో బీమా సౌకర్యం కల్పిస్తుండగా ఇక నుంచి తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5లక్షల బీమా అందిస్తానని ప్రకటించారన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్యలక్ష్మి కింద రూ.3వేలు, రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం, రైతుబంధు రూ.16వేలు, ఆసరా పెన్షన్లు పెంపు వంటి వినూత్న పథకాలు ప్రకటించారని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్నీ అమలుచేసే సత్తా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కే ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వారి పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదంటూ ప్రశ్నించారు. ఇప్పటికే కర్నాటకలో విద్యుత్ సరఫరా లేక రైతులు రోడ్డెక్కుతున్నారని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారంటూ ఆరోపించారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య రైతు సమితి అధ్యక్షుడు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, సీనియర్ నాయకులు భవాని శంకర్, సర్పంచులు పాయం నరసింహారావు, ఓకే రామనాథం, పోలబోయిన నరసింహారావు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు సోషల్ మీడియా సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమాజం అంతా రేగా కొండగా ఉండాలి..

### ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు నిట్ట ఏడుకొండలు..



**కరకగూడెం, నవంబర్ 16 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్సీ సెల్ అధ్యక్షులు నిట్ట ఏడుకొండలు, ఆధ్వర్యంలో దళిత సోదరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ సెల్ అధ్యక్షులు నిట్ట, ఏడు కొండలు మాట్లాడుతూ. దళిత బంధవుడు సీఎం కెసిఆర్ దళిత సాధికారత దళితులా అభ్యున్నతి కోసం మన జీవన శైలిలో ప్రతి ఒక్క దళిత కుటుంబం లో మార్పు రావాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఒక మంచి మహా సంకల్పంతో దేశంలో ఏ రాష్ట్రాలలో కూడా ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మొన్నజరిగిన సీఎం కెసిఆర్ గారి ప్రజా ఆశీర్వదా సభలో బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పైలెట్ ప్రాజెక్టు కింద ఈ పినపాక నియోజకవర్గం లో ప్రతి ఒక్క దళిత కుటుంబానికి పైలట్ ప్రాజెక్టు కింద దళిత బంధు వర్తింపజేయాలని అలాగే మా యొక్క స్థితిని గమనించి సీఎం కెసిఆర్ కి పైలెట్ ప్రాజెక్టు కింద ఈ పినపాక నియోజకవర్గం లో ప్రతి ఒక్క దళిత బంధు కుటుంబానికి దళిత బంధు వర్తింపజేయాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెలడం జరిగింది.దానికి వారు అంగీకరించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావుకి మా కరకగూడెం మండల లో ఉన్న దళితుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో రేగా కాంతారావుని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు చిట్టీమల్ల ప్రవీణ్ ఎలాగొండ శ్రీనివాస్ దాసరి సాంబయ్య నిట్ట రామూర్తి నైనారపు వెంకటేష్ బంధు సతీష్ సాధన పెళ్లి లక్ష్మీనారాయణ, గిద్దె సాయికిరణ్, చిట్టిమల్ల కృష్ణ ఎలాగొండ వెంకన్న నిట్ట ముత్తయ్య నిట్ట సందీప్ ముత్యాల శివ మధు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి





- సంక్షేమ పథకాలే విజయానికి నాంది
- బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు
- ఏజెన్సీ తండాల అభివృద్ధి
- బి.ఆర్.ఎస్ తోనే సాధ్యం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 16 (మనం ప్రతినిధి) :** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వనమ వెంకటేశ్వరరావు జోరు పెంచారు. ఇప్పటికే వనమా వెంకటేశ్వరరావు నియోజకవర్గంలో గ్రామాలను చుట్టేస్తూ తన గెలుపు కోసం విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లను కలుస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు. గురువారం సైతం లక్ష్మీదేవపల్లి మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలైన రేగళ్ల,బంగారు చేలక, పునుకుడు, మైలారం తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు, ప్రజలు,బి ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు వనమా వెంకటేశ్వరరావు పై పూలు చల్లుతూ డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వనమా, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ లు మాట్లాడారు. అందరి చూపు బిఆర్ఎస్ వైపే ఉందని, కంటి ముందు అభ్యర్థి....ఇంటి ముందు అభివృద్ధి బి ఆర్ ఎస్ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదని, వనమా కు ఎదురులేదని బి ఆర్ ఎస్ కు తిరుగు లేదన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయానికి నాంది అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం తోనే ఏజెన్సీ ప్రాంతాలతో పాటు తండాల అభివృద్ధి జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన బంగారుచెలక, ఉల్వనూరు లకు రోడ్డు వేయించిన ఘనత తనదేనన్నారు. తనను మళ్లీ గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానని అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.గిరిజన ప్రాంతాలలో పోడు భూములు సాగు చేసుకునే రైతులకు 5000 పట్టాలు అందజేశానని, దళిత బంధు, రైతుబంధు, బీసీ, మైనార్టీ పందులతోపాటు, షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు నియోజకవర్గ ప్రజల సహకారం కావాలని ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని పిలుపునిచ్చారు.సంవత్సరానికి ఒక్కరోజు సంక్రాంతి పండుగ నాడు హరిదాసులైన కనబడతారు కానీ ఏనాడైనా ఏజెన్సీ ప్రాంతాలలో జలగం వెంకట్రావు కనిపించాడానని ప్రశ్నించారు ప్రజలను. అటువంటి వ్యక్తులకు ఓటేయకుండా దూరంగా ఉంచాలని, ప్రజల మధ్య ఉండి ప్రజలకు సేవ చేసే తనకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసపూరితపు మాయ మాటలతో ప్రజల మధ్యకు ఓట్లు అడిగే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలోని 5 నియోజకవర్గాలలో 95 మంది అభ్యర్థులు

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల
- ఎన్నికల్లో విధుల సిబ్బందికి 4,500 పోస్టల్ బ్యాలెట్లు
- దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు 725 పోస్టల్ బ్యాలెట్లుకు దరఖాస్తులు
- మొత్తం1095 పోలింగ్ కేంద్రాలకు 300 క్రిటికల్ కేంద్రాలు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 16 (మనం న్యూస్) :** నామినేషన్లు పరిశీలన, ఉపసంహరణ తదుపరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో పోటీలో ఉన్న అభ్యర్థులు, పోస్టల్ బ్యాలెట్ ఫారం 12, 12 డి, ఓటరు సమాచార స్లిప్పులు పంపిణి, వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సీజర్సు సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, శాంతిభద్రతలు పర్యవేక్షణ పరిశీలకులు తదితర అంశాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఐదు నియోజకవర్గాల్లో 136 మంది అభ్యర్థులు, 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని, 13వ తేదీన పరిశీలనలో 16 మంది అనర్హులుగాను, 15వ తేదీన 25 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. పినపాకలో 18 మంది, ఇల్లందులో 20 మంది, కొత్తగూడెంలో 30 మంది, అశ్వారావుపేటలో 14 మంది, భద్రాచలంలో 13 మంది మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ పార్టీల నుండి 20 మంది, రిజిష్టర్డ్ పొలిటికల్ పార్టీలు (గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీలు కాకుండా) 28 మంది, స్వతంత్ర్య అభ్యర్థులు 47 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీన ప్రకటించిన తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4,71,745 మంది పురుషులు, 4,94,650 మంది మహిళలు, 44 ఇతరులు మొత్తం 966439 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. వీరిలో 732 మంది సర్వీసు ఓటర్లు, దివ్యాంగులు 13678 మంది, 18-19 సంవత్సరాల వయస్సున్న 27490 మంది, 80 సంవత్సరాలు పైబడిన వారు 13106 మంది ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బందికి 4,500 పోస్టల్ బ్యాలెట్లు, అలాగే దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు 725 పోస్టల్ బ్యాలెట్లుకు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి ఈ నెల 20వ ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా షెడ్యూలు తయారు చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు, బూతుస్థాయి అధికారులు, పోలింగ్ ఏజెంట్లుతో ఇంటికెళ్లి వీడియో గ్రఫి ద్వారా ఓటుహక్కు వినియోగానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల్లో ఓటుహక్కు వినియోగానికి అవసరమైన ఓటరు



సమాచార స్లిప్పులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్పారు. ఓటరు స్లిప్పులు పంపిణి బూతుస్థాయి అధికారులు ద్వారా పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. స్లిప్పులు పంపిణి సమాచారం పోటీచేయు అభ్యర్థులకు, బూతు ఏజెంట్లుకు అందచేస్తున్నట్లు చెప్పారు. 1095 పోలింగ్ కేంద్రాల్లో 300 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నాయని చెప్పారు. 512 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్కాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,93,73,711 నగదు, 2,48,01,333 మద్యం, ఇతర వస్తువులు మొత్తం కలిపి 6,85,11,795 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు ముగ్గురు సాధారణ పరిశీలకులు, ఇద్దరు వ్యయ పరిశీలకులు, శాంతిభద్రతలు పర్యవేక్షణకు ఇద్దరు పర్యవేక్షకులను ఎన్నికల సంఘం నియమించినట్లు చెప్పారు. పినపాక, ఇల్లందు నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన హరికిషోర్ ఉదయం 9-10 గంటల మధ్య ఐటిసి విశ్రాంతి భవనం, సారపాక, బూర్గంపాడు మండలంలో ప్రజలకు, రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంటారని (6303713285, కొత్తగూడెంనకు నియమించినసాధారణ పరిశీలకులు కమల్ కిషోర్, ప్రతి రోజు సాయంత్రం 4-5 గంటల వరకు సింగరేణి విశ్రాంతి భవనం (ఇల్లందు గెస్ట్ హౌస్) నందు ప్రజలకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉంటారని (6303743371) చెప్పారు. అలాగే భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఎస్ గణేష్, సింగరేణి విశ్రాంతి భవనం (ఇల్లందు గెస్ట్ హౌస్) నందు సాయంత్రం 5-6 మధ్య ప్రజలకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు (6303715534) అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నేరుగా కలిసి పిర్యాదు చేయొచ్చునని ఆమె సూచించారు. వ్యయ పరిశీలకులు అజయ్పాల్ లాల్చంద్ పినపాక, భద్రాచలం, సంజీబక్కుమార్ పాల్ ఇల్లందు నియోజకవర్గానికి వ్యయపరిశీలకులుగా వ్యవహరించనున్నట్లు చెప్పారు. శాంతిబద్రతలు పర్యవేక్షణకు స్వపన్ సర్కార్ పినపాక, ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలు, జయంత్ సింగ్ అశ్వారావుపేట నియోజకవర్గాల్లో శాంతిభద్రతలు పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా తక్షణమే సి విజిల్ యాప్కు పిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో టీములు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. ప్రచారాలకు సంబంధించిన అనుమతులు సువిధ యాప్ ద్వారా 48 గంటల్లో అందచేయుటకు అవకాశం ఉందని, అనుమతుల కొరకు సువిధ యాపన్ను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డిపిఆర్డీ శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో కొందరి తీరు నచ్చకే..
# కారు దిగుతున్న సీనియర్లు...

**చర్ల, నవంబర్ 16 (మనం న్యూస్ ) :** చర్ల మండలంలోని బిఆర్ఎస్ పార్టీలోని కొందరి తీరు...సొంత పార్టీ వాళ్ళను కలవరపెడుతోంది.ఆ నాయకుని తీరు వల్లనే ఇంకా కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.మండల కమిటీలో ని ముఖ్య నాయకులతో పాటు...ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై నిత్యం శ్రమిస్తున్న జిల్లా నాయకత్వాన్ని సైతం తప్పుదోవ పట్టించి..చర్లలో బిఆర్ఎస్ పార్టీ పతనానికి నాంది పలుకుతున్నట్లు అర్థమవుతోంది. ఎన్నికల వేళ సమయస్ఫూర్తితో ప్రవర్తించాల్సిన కొందరి తీరు వల్లనే పార్టీని వీడుతున్నా..క్యాడర్ కి చీమ కుట్టినట్లు కూడా లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ నాయకుని అగౌరవపు పలకరింపులు.. అమర్యాదగా మాట్లాడే తీరు... వ్యవహరించే ప్రవర్తన వల్ల ఎంతో మంది సీనియర్ నేతలు సైతం ఆయన వికృత ప్రవర్తనతో విసిగిపోయి మాత్రమే అనేకమంది బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలుస్తోంది.ఎంతో కాలంగా ఆయనను భరిస్తూ వచ్చిన మరికొందరు నాయకులు కార్యకర్తలు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా,రాష్ట్ర పార్టీల నాయకులు చర్ల మండలం లోని ఆ కొ%ళి%దరి నాయకుల తీరుపై దృష్టి పెట్టి పార్టీ పతిష్టతను కాపాడుకునే ప్రయత్నం చేస్తే బాగుంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# బిఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ లో చేరిన ఉద్యమకారులు





**చర్ల, నవంబర్ 16 (మనం న్యూస్ ) :** మండలంలో చేరికలతో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మేము సైతం అంటూ పాల్గొన్న ఉద్యమకారులు వారితోపాటు బిజెపి నాయకులు గురువారం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఎమ్మెల్యే పొదేం వీరయ్యా మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఉద్యమ నాయకులు పటేల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో వ్యతిరేకులగా పని చేసిన నాయకులు నేడు బిఆర్ఎస్ పార్టీలో కీలక నాయకులుగా చలామణి అవటం సిగ్గుచేటని వారి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులు పని చేయాలనటం తెలంగాణ ప్రజలని అవమానించడమే అని అన్నారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీలో కీలకపాత్ర పోషించే ఓ నాయకుడు నియంతృత్వ పోకడ ఏకపక్ష ద్వారానితో తన నిర్ణయాలను పార్టీపై రుద్దటం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పిడికెడు మందితో పోరాటం చేస్తున్న తమను చూసి అవహేళన చేసిన నాయకులు నేడు అదే పార్టీకి నాయకత్వం వహించడం సిగ్గుచేటని అన్నారు. ఈ వ్యక్తులు తమ అవినీతి వ్యాపారాల కోసం పార్టీని అడ్డుపెట్టుకోవటమే కాకుండా కిందిస్థాయి కార్యకర్తలను అణగదొక్కాలని చూడటం హేమమైన చర్యాని అన్నారు. ఆనాడు ఎన్నో అవమానాలు, కష్టాలు, నష్టాలు, పోలీసు లాంటి దెబ్బలు తిను ప్రత్యేక రాష్ట్రం సాధించు కున్నామని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారుల పాత్ర కీలకమని అన్నారు. నేడు రాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఉద్యమ కారులను మరిచిందని నాడు మండల నాయకత్వం వైపల్యంతో చాలామంది టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరటం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో టిఆర్ఎస్ చర్ల మండలం మాజీ అధ్యక్షులు పటేల్ వెంకటేశ్వర్లు, ఉద్యమకారులు, మైనార్టీ సెల్ నాయకులు పఠాన్ మహబూబ్, ఉద్యమకారులు పాసికంటి సంతోష్, టిఆర్ఎస్ నాయకులు తాండవ రాయుడు, బిజెపి జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్డి యాకూబ్, చర్ల మండల బిజెపి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్ డి మైనుద్దీన్, బిజెపి పలు బూతు అధ్యక్షులు సంత పూరి రఘు వంశి, ముప్పాల లోహిత్, భాను ప్రకాష్, గుడి కందుల సుమన్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, చర్ల పిఎసిఎస్ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సిరిపురపు శివ లక్ష్మీనారాయణ, నాయకులు సుందరి సురేష్, తోట మల్ల వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపి పార్టీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం





**గార్ల, నవంబర్ 16 (మనం న్యూస్) :** గార్ల పట్టణంలో ఇల్లందు నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి రవీందర్ నాయక్ స్థానిక బిజెపి శ్రేణులతో కలసి గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు.పట్టణంలో ప్రతి షాపుకు వెలుతు ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి తనను దీవించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల దేశం సర్వతోముఖాభివృద్ధి చెంది ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగి త్వరలోనే మూడవ ఆర్థిక శక్తిగా అవతరించబోతున్నదని అన్నారు. కోట్లాది ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఫలాన్ని కల్వకుంట్ల కుటుంబం పాలైందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఉద్యోగ నియమకాలు లేక ఉన్నత విద్యలు చదివిన యువశక్తి నిర్వీర్యమైన సంగతి తెలిసిందేనని ఉద్యోగాలు లేక ఉపాధి లభించక వృద్ధులైన తల్లిదండ్రులను పోషించలేక వివాహాలు జరగక తెలంగాణ నిరుద్యోగ యువత తీవ్రమైన నైరష్యానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని కమిషన్ల పేరుతో దండుకొని కేసీఆర్ కుటుంబం బాగు పడిందే తప్ప తెలంగాణ మాత్రం బాగుపడలేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేల భూకబ్జాలతో గుండాయిజంతో సొంత పార్టీ ప్రజా ప్రతినిధులను అక్రమ కేసులలో ఇరికించి వారిని ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర నష్టాలకు గురి చేసిన విషయం అందరికీ విధితమేనని అన్నారు. తనను ఇల్లందు నియోజకవర్గంలో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇల్లందు వెనుకబాటుకు కారణమైన మైన్ల మూసివేతపై పోరాడి నూతన మైన్ల ఏర్పాటుకు కృషిచేసి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని యువతను ఆర్థికంగా బలోపేతం చేస్తానన్నారు. ఇల్లందు ప్రాంతంలో పీజీ కళాశాల ఏర్పాటుచేసి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, ఇల్లందు ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చిన్న, మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేయించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కల్పిస్తానని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీకి ప్రత్యామ్నాయంగా లభించే ముడి సరుకు ఆధారంగా పరిశ్రమను స్థాపించడానికి కృషి చేస్తానని అన్నారు. 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లందు రైల్వే స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం సహకారంతో పునరుద్ధరించి నూతన సౌకర్యాలతో నిర్మాణం చేయించి ఇల్లందు నియోజకవర్గ కేంద్రానికి రైల్వే సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల బిజెపి అధ్యక్షులు జస్వంత్ ఠాగూర్ రాష్ట్ర మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి రావుక విమల్ కుమార్ జై ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ తోడేటి నాగరాజు నాయకులు కత్తి రాజేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు గుర్తింపు కార్డు ఓటర్ కే అందజేయాలి

## జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 16 (మనం ప్రతినిధి) :** ఓటరు గుర్తింపు కార్డులను సంబంధిత ఓటర్ కి మాత్రమే అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.గురువారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో (ఏ పిక్) ఓటర్ ఫోటో గుర్తింపు కార్డుల పంపిణీ పై ఎన్నికల విభాగం అధికారులు పోస్టల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్డర్ ఇచ్చిన కార్డుల ను ప్రింట్ అయ్యి వచ్చిన కార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకను 11,490 కార్డులు ఉన్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 54 వేల ఓటరు ఫోటో గుర్తింపు కార్డులను పంపిణీకై చర్యలు తీసుకున్నందున పోస్టల్ ద్వారా సంబంధిత ఓటర్ కె అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్డుల పంపిణీ తీరును తెలియజేస్తూ రోజువారిగా ఎన్ని కార్డులు పంపిణీ అయ్యాయో నివేదిక అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. అందుకు గల కారణాలను కూడా నివేదికలో పేర్కొనాలని తెలిపారు. వారం రోజుల్లో డెలివరీ కానీ కార్డులను కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల సెక్షన్ తాసిల్దార్ పవన్ కుమార్ సిబ్బంది రంజిత్ పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టాన నిర్ణయం మేరకే ఉపసంహరణ

## కోరం కనకయ్య గెలుపుకు సంపూర్ణ మద్దతు



**గార్ల, నవంబర్ 16(మనం న్యూస్) :** రాష్ట్ర ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకే తాను ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బరి నుండి ఉపసంహరణ చేసుకుంటున్నానని సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీకి నష్టం వాటిల్లకూడదనే సదుద్దేశంతో ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బరి నుండి తప్పుకున్నట్లు, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపుకు తాను సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నాగమణి వెల్లడించారు ఈ కార్యక్రమంలో సురపురెడ్డి వెంకటరెడ్డి ,కొనకంచి రామకృష్ణ ,నవీన్, గోదా నరేందర్ జైన్ ,మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**దంతాలపల్లి, నవంబర్ 16(మనం న్యూస్) :** మండలంలోని వేములపల్లి గ్రామంలోని పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లోచేరారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా రామచంద్రు నాయక్ మాట్లాడుతూ బి ఆర్ యస్ అరాచక పాలన కు చరమగీతం పడుతూ ప్రజలు కాంగ్రెస్ పాలన రావాలని కోరుకుంటున్నారని అన్నారు.త్వరలో బి ఆర్ యస్ కాళీ ఐ పూర్తిగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ లో చేరే అవకాశం ఉందని అన్నారు,ప్రజలు హస్తం గుర్తుకు ప్రజలంతా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.కాగ్రెస్ పార్టీ లో బిఆర్ యస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య, సురేందర్ వీరయ్య, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటో రామచంద్రనాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారి వెంట కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మద్దుల రామ్ రెడ్డి సందు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# జీపీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



**తొర్రూరు నవంబర్ 16 (మనం న్యూస్):** మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తొర్రూరు మండల గౌరవ సలహాదారుడు కొత్త వెంకట్ రెడ్డి సహకారంతో గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు ఎంపిడిఓ ఎస్ కుమార్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల్లో, గ్రామాల అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్న వీరికి వారి శ్రమను గుర్తించి దుప్పట్లు అందించడం అభినందనీయం అన్నారు. సమాజ సేవలో ప్రతిఒక్కరూ ముందుండాలని కోరారు. 2015 నుంచి తొర్రూరు ప్రాంతంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, ప్రతినిధులు రమాకాంత్, రాజేష్, సాయిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల విస్తృత దాడులు



**గార్ల, నవంబర్ 16 (మనం న్యూస్) :** నాటు సారా స్థావరాలపై పోలీసులు విస్తృతంగా దాడులు చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు. గురువారం గార్ల మండల పరిధిలోని చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీలోని మంగలి తండా గ్రామంలో విశ్వసనీయ సమాచారం ప్రకారం గుడుంబా స్థావరాల పై దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి నాటు సారా తయారీ చేస్తున్న నిందితుడు భానోత్ వీరన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, శ్వేతా ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్



**మహబూబాబాద్, నవంబర్16 (మనం ప్రతినిధి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో స్ట్రాంగ్ రూమ్ భద్రత తో పాటు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నదున జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తో కలిసి జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్ సందర్శించి పరిశీలించారు. ముందుగా స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించారు. అనంతరం కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఐ.డి.ఓ.సి. కి చేరుకున్న అధికారులు 2వ ర్యాన్డమైజేషన్ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్ లకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సుబ్బారావు, ఎల్.డి.ఎమ్. సత్యనారాయణ మూర్తి, ఈ.డి.ఎం.ప్రశాంత్, ఐ.టి.టెక్నికల్ వినయ్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.